


www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శనివారం | 25 | జూలై | 2026 | పేజీలు: 08




# నిర్దేశిత మెనూను పాటించలే

## మందిపల్లి పాఠశాల వంట ఏజెన్సీకి షోకాజ్ నోటీసు జారీ

## మధ్యాహ్న భోజన మెనూ పాటించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం

నారాయణ పేట,అక్షిత ప్రతినిధి : నారాయణ పేట జిల్లా ధన్వాడ మండలం మందిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో నిర్దేశిత మెనూను పాటించకపోవడంపై జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ..మిగతా 2లో



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్దేశించిన గడువు లోగా రెండు జతల యూనిఫాంను విద్యార్థులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఇందుకుగాను టైలర్ ల సంఖ్యను పెంచాలని డిఆర్డిఓ , మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ లను ఆదేశించారు.

# ప్రత్యామ్నాయ పంటలు మేలు

## రైతుల్లో అవగాహన కలిగించాలి

## కలెక్టర్ చంద్ర శేఖర్

నల్గొండ, అక్షిత ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్దేశించిన గడువు లోగా రెండు జతల యూనిఫాంను విద్యార్థులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఇందుకుగాను టైలర్ ల సంఖ్యను పెంచాలని డిఆర్డిఓ , మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ లను ఆదేశించారు. యూనిఫార్మ్ ..మిగతా 2లో



# సర్‌ను సీరియస్‌గా పరిగణించాలి

## ఎన్యూమరేషన్ ఫారం తప్పని సరిగా నింపండి

## గడువులోగా ఫారాలు సమర్పించాలి

## బీఎల్ఏ, బీఎల్వోలు చురుకుగా పనిచేయాలి

## ఓటరు నమోదు మనందరి బాధ్యత

## బీఎల్ఏలు, అప్రమత్తంగా పనిచేయాలి

## మంత్రి జూపల్లి కృష్ణారావు



కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్లక్ష్యం చేయొద్దని, గడువులోగా ఎన్యూమరేషన్ ఫారాలు నింపి సమర్పించి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకోవాలని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపు నిచ్చారు. బీఎల్ఏలు, బీఎల్వోలు, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని ఆదేశించారు. కొల్లాపూర్ పట్టణంలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను శుక్రవారం మంత్రి స్వయంగా పరిశీలించారు. వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను సందర్శించి, ఓటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ఫారాల పంపిణీ, స్వీకరణ, నమోదు ప్రక్రియపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి వార్డు, గ్రామంలోని బీఎల్ఏలు, బీఎల్వోలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఓటరు జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అర్హులైన స్థానిక ఓటర్ల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ జాబితా నుంచి తొలగిపోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పారదర్శకమైన ఓటరు నమోదు ..మిగతా 2లో

# రీ సర్వేతో భూ సమస్యలకు చెక్

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అక్షిత బ్యూరో, మంచిర్యాల : ప్రభుత్వ ఆదేశం ప్రకారం జిల్లాలో భూముల రీ సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నెన్నెల మండలం చిన్న వెంకటాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల తహసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూముల సర్వే, రీ సర్వే తో భూ సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని, భవిష్యత్తులో భూమి వివాదాలు లేకుండా రికార్డులు నిర్వహించడం జరుగుతుందని ..మిగతా 2లో

# జాతీయ రోడ్లు అవసరం

## హైదరాబాద్ - నాగపూర్ మరియు బెల్లంపల్లి

## గడ్చిరోలి జాతీయ రహదారులను త్వరితగతిన పూర్తి చేయాలి

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు విజ్ఞప్తి



ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో: హైదరాబాద్ నుండి నాగపూర్ వరకు మరియు బెల్లంపల్లి నుండి గడ్చిరోలి వరకు యాక్సెస్ కంట్రోల్డ్ జాతీయ రహదారిని త్వరితగతిన నిర్మించాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఢిల్లీలోని కేంద్ర రవాణా, జాతీయ ..మిగతా 2లో

## జాతీయ రోడ్లు అవసరం

**మొదటి పేజీ తరువాయి...**

రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఆయన అధికారిక నివాసంలో కలిసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పలు అంశాలపై ఆయనతో చర్చించారు.

ఈ సందర్భంగా హైదరాబాద్ నుంచి నాగపూర్ వరకు కొత్త గ్రీన్ ఫీల్డ్ ఆక్సిస్ కంట్రోల్డ్ జాతీయ రహదారిని నిర్మించాలని కోరారు. అలాగే చాలా కాలంగా పెండింగ్లో ఉన్న బెల్లంపల్లి - గడ్చిరోలి జాతీయ రహదారి నిర్మాణం కూడా చాలా అవసరమని తెలియజేశారు. గడ్చిరోలి జిల్లాలో ఐరన్ ఓర్ గనులు పెద్ద ఎత్తున మొదలయ్యాయని, అక్కడి నుంచి హైదరాబాద్ వరకు ఈ ముడి ఇనుమును చేరవేయడంలో ఈ రహదారి కీలక పాత్ర పోషిస్తుందని తెలియజేశారు.ఈ మేరకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి కేంద్ర రవాణా శాఖ అధికారులతో చర్చించి తగు నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## సర్ను సీరియస్గా పరిగణించాలి

**మొదటి పేజీ తరువాయి...**

ప్రక్రియలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. అనంతరం ఎస్ఐఆర్ ప్రక్రియపై నిర్వహించిన సమీక్షలో బీఎల్ఏలు, బీఎల్వోల పనితీరును మంత్రి పరిశీలించారు. ఫారాల పంపిణీ సజావుగా జరుగుతోందా! నింపిన ఫారాలను సకాలంలో తిరిగి సేకరిస్తున్నారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫారాల స్వీకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. డిజిటలైజేషన్లో ఎలాంటి తప్పిదాలు చోటుచేసుకోకుండా ఆపరేటర్లతో అత్యంత జాగ్రత్తగా పని చేయించాలని సూచించారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను వెంటనే డిజిటలైజ్ చేయాలని, ఫారాలు నింపడంలో ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించి అవసరమైన సహాయం అందించాలని బీఎల్వోలకు ఆదేశించారు. ఇళ్ల వద్ద అందుబాటులో లేని ఓటర్లను ఫోన్ ద్వారా సంప్రదించి వివరాలు సేకరించి ఫారాలు అందజేయాలని సూచించారు. బీఎల్వోలకు కేటాయించిన పరిధిలో అందుబాటులో లేని ఓటర్ల వివరాలను వెంటనే సూపర్వైజర్ల దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి ఆదేశించారు.

## రీ సర్వేతో భూ సమస్యలకు చెక్

**మొదటి పేజీ తరువాయి...**

తెలిపారు. రికార్డులు, మోకా, పట్టాదారుల వివరాలు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని భూములకు సంబంధించి హద్దులు నిర్ధారించడం జరుగుతుంద ని, తద్వారా గ్రామానికి సంబంధించిన భూమి స్పష్టత వస్తుందని, ప్రభుత్వ భూములు సైతం నిర్ధారణ అవుతాయని తెలిపారు. పట్టా కలిగి ఉండి మోకాపై లేకపోవడం, మోకాపై ఉండి పట్టా కలిగి ఉండకపోవడం అంశాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం భూములను ఆక్రమించినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సర్వే ప్రక్రియ సమగ్రంగా నిర్వహించి మ్యాపింగ్ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో భూ సమస్యలు తలెత్తినట్లయితే న్యాయపరమైన చర్యలకు సులభతరమవుతుందని, మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ చర్యలలో భాగంగా నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, న్యాయపరంగా రావలసిన భూమి అందుతుందని తెలిపారు. భూములలో కబ్జాదారుల జాబితా తయారు చేయడం జరుగుతుందని, పట్టా భూముల సర్వే అనంతరం రికార్డులను సరి చూసి సర్వే నెంబర్ల ప్రకారం హద్దుల నిర్ధారణ జరుగుతుందని, పట్టాలో ఒక సర్వే నెంబరు, మోకాలో ఒక సర్వే నెంబరు అంశాలపై మ్యాపింగ్ ప్రకారం పకడ్బందీగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మ్యాపింగ్ తయారు తర్వాత మార్పులు కష్టతరమని, భూములకు సంబంధించి స్పష్టమైన వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. సర్వేయర్లు, ప్రజల సహకారంతో సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని తెలిపారు. అంతకు ముందు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తుల పరిష్కారం సంబంధిత అంశాలను పరిశీలించారు. భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను చూసి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# ప్రత్యామ్నాయ పంటలు మేలు

**మొదటి పేజీ తరువాయి...**

కుట్టిన తర్వాత ప్రతిరోజు పోర్టల్లో వివరాలు అప్డేట్ చేయాలని చెప్పారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పాఠశాల విద్యార్థుల యూనిఫామ్, ఎల్ నినో నేపథ్యంలో పంటల మార్పిడి, ప్రత్యామ్నాయ పంటలు, విత్తనాల అందుబాటు ,తదిత అంశాలపై జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో ఇదే అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్, కేజీబీవీ పాఠశాలల విద్యార్థులందరికీ నిర్దేశించిన గడువులోగా రెండు జతల యూనిఫామ్స్ అందించేందుకు డీఈవో తో పాటు, డి ఆర్ డి ఓ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. విద్యార్థులకు యూనిఫార్మ్స్ కుట్టించిన తర్వాత ఆయా పాఠశాలల వద్ద ఆల్టరేషన్ చేసేందుకు అవసరమైన టైలర్ లను కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ చెప్పారు. యూనిఫామ్ కు సంబంధించి ఎప్పటికప్పుడు నివేదికను సక్రమంగా అందించాలని ఆదేశించారు. ఎల్ నినో వల్ల ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు పంటల మార్పిడి, ప్రత్యామ్నాయ పంటలు వేసుకునే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇందులో భాగంగా అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ పంటల జాబితాపై రైతులకు అవగాహన




కల్పించాలని వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ ను ఆదేశించారు. తక్షణమే ఏఈవోలు రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను తీసుకోవాలని, వరికి బదులుగా వేసే ప్రత్యామ్నాయ పంటలకు సంబంధించిన విత్తనాలను ప్రభుత్వం నుండి పొందేందుకు ఇండెంట్ సిద్ధం చేయాలని చెప్పారు .ప్రతి మండలంలో ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను అందుబాటులో ఉంచాలని, ఈ విషయాలన్నీ రైతులకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. అయితే ఆయా మండలాలలో అన్ని వెరైటీలకు సంబంధించిన విత్తనాలను సిద్ధంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎల్ నినో దృష్ట్యా ప్రతిరోజు వాతావరణ పరిస్థితులపై రైతులు,ప్రజలు, జిల్లా అధికారులు ప్రజలకు తెలిసే విధంగా సమాచారం అందించాలని సిపిఒ శ్రీనివాస్ నాయక్ ను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి 45 రోజులు ఒకసారి సర్పంచ్ లతో మండల స్థాయిలో మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన సమావేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి శంకరనాయక్ ను కలెక్టర్ ఆదేశించారు.అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా వ్యవసాయాని కంటింజెంట్ ప్రణాళికను తయారు చేయాలని ఆదేశించారు. పంట మార్పిడి, ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని, వరితో పాటు, 20 రకాల ఇతర పంటలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందన్న విషయాన్ని రైతులకు స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు.

పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్రప్రభుత్వం నిర్దేశించిన సమయంలో ప్రతి విద్యార్థికి యూనిఫాం అందేలా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. ఇందుకుగాను టైలర్ల సంఖ్యను పెంచడంతో పాటు, యూనిఫామ్ నాణ్యతగా ఉండాలని, యూనిఫామ్ కుట్టడంలో ఎలాంటి తేడాలు లేకుండా చూసుకోవాలని చెప్పారు.

కార్యదర్శులు సవ్యసాచి ఘోష్, దాన కిషోర్, దివ్య దేవరాజన్ తదితరులు మాట్లాడారు.

జిల్లా నుండి స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమకరణ్ రెడ్డి, డీఆర్డీఓ శేఖర్ రెడ్డి, డీఈఓ సుశీందర్ రావు, తదితరులు హాజరయ్యారు.

# నిర్దేశిత మెనూను పాటించలే

**మొదటి పేజీ తరువాయి...**

కలెక్టర్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆ రోజు మెనూ ప్రకారం వెజిటేబుల్ కర్రీ, గుడ్డు, సాంబారు వడ్డించాల్సి ఉండగా, వంట ఏజెన్సీ నిర్వాహకులు కేవలం గుడ్డు, సాంబారు మాత్రమే తయారు చేసినట్లు గుర్తించారు. వెజిటేబుల్ కర్రీ ఎందుకు తయారు చేయలేదని నిర్వాహకులను ప్రశ్నించారు.

విద్యార్థులకు అందించే ఆహారంలో కూడా నిర్లక్ష్యం ప్రదర్శించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ, వంట ఏజెన్సీ నిర్వాహకులకు వెంటనే షోకాజ్ నోటీసు జారీ చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను (హెచ్ఎం) ఆదేశించారు. అంతకు ముందు పాఠశాలలో 4 వ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయుడు చెబుతున్న గణితం పాఠ్యాంశాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో, కూడికలు తీసివేతలను బోర్డుపై చేయించి వారి సామర్థ్యాన్ని గుర్తించి అభినందించారు.

**ఫ్రైడే డ్రై డేను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్**

ధన్వాడ మండలం మందిపల్లి గ్రామంలో నిర్వహించిన ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రియాంక పరిశీలించారు. గ్రామంలోని పలు నివాసాలను సందర్శించి నీటి తొట్టెలు, కుండీలు, నీరు నిల్వ ఉండే ప్రదేశాలను తనిఖీ చేశారు. ప్రతి శు



క్రవారం డ్రై డే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారా లేదా అని ఏఎన్ఎంలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తొట్టెలు, కుండీల్లో ఎక్కువ రోజుల పాటు నీటిని నిల్వ ఉంచడం వల్ల దోమల లార్వా పెరిగి దోమల సంఖ్య అధికమయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇళ్లలో, ఇంటి ఆవరణలో ఎక్కువకాలం నీటిని నిల్వ ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు.

**పంచాయతీ కార్యాలయ రికార్డుల పరిశీలన**

మందిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ కార్యాలయ రికార్డులు, జనన-మరణ ధ్రువపత్రాల నమోదులు, వివాహ రిజిస్ట్రేషన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పంచాయతీ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతున్న నేపథ్యంలో కొత్త భవన నిర్మాణంపై సర్పంచ్, కార్యదర్శితో చర్చించారు. పంచాయతీకి ఇప్పటివరకు ఎంత నిధులు వచ్చాయి, వాటిని ఏ పనులకు వినియోగించారు, ప్రస్తుతం ఎంత నిధులు అందుబాటులో ఉన్నాయనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. 16వ ఆర్థిక సంఘం నిధులు వచ్చాయా అని కార్యదర్శిని ప్రశ్నించగా, 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.11 లక్షలు అందాయని, 16వ ఆర్థిక సంఘం నిధులు ఇంకా విడుదల కాలేదని కార్యదర్శి వివరించారు. అలాగే పంచాయతీకి ఉన్న ఆర్థిక వనరులు, ఆస్తి పన్ను, ఇతర ఆదాయ వనరులపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పురోగతిపై బీఎల్వోలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 1,058 మంది ఓటర్లలో మరణించిన 26 మంది పేర్లను తొలగించినట్లు, అలాగే 15 డబుల్ ఓట్లను గుర్తించి తొలగించినట్లు బీఎల్వోలు తెలిపారు. వివాహం తర్వాత ఇతర ప్రాంతాలకు వెళ్లిన 20 మంది మహిళల ఓట్లను కూడా తొలగించినట్లు వివరించారు. అనంతరం ధన్వాడ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. కార్యాలయంలో ధరణి పెండింగ్ ఫైళ్లు, మీ సేవా దరఖాస్తులను పరిశీలించి, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఎలా జరుగుతోందో, రోజుకు ఎన్ని రిజిస్ట్రేషన్లు నిర్వహిస్తున్నారో తహసీల్దార్ సింధూజను అడిగి తెలుసుకున్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు.. రైతులకు లాభాలు బాగు..

**శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు అనుసరించి లాభాలు పొందాలి**

**ఆయిల్ ఫెడ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ రెడ్డి**

**మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి**

**ప్రభుత్వ రాయితీలపై రైతులకు అవగాహన సదస్సు**



**వలిగొండ/ అక్షిత న్యూస్:** వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, ఆయిల్‌ఫెడ్ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు ఎల్‌నినో ప్రభావం, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆయిల్ పామ్ సాగు, కూరగాయల సాగు మరియు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై వలిగొండ మండలంలోని వేములకొండ గ్రామంలో రైతు వేదికలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయిల్‌ఫెడ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ రెడ్డి ఆయిల్ ఫామ్ ప్రాముఖ్యత ను వివరిస్తూ, మొదటి సంవత్సరం నుంచే సరైన యాజమాన్య పద్ధతులు, సమయానికి తగిన మోతాదులో ఎరువులు, నీటి నిర్వహణ చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఒకసారి ఆయిల్ పామ్ తోటను ఏర్పాటు చేస్తే సుమారు 30 సంవత్సరాల పాటు స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని, రైతులు ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలని కోరారు. ఆయిల్ పామ్ మొక్కలు రైతులకు ఒక్కో మొక్కకు 20 రూ. మాత్రమే చెల్లించి ఆయిల్‌ఫెడ్ నర్సరీల ద్వారా అందజేయబడతాయని తెలిపారు. డ్రిప్ సేద్యానికి ఎస్సీ/ఎస్టీ రైతులకు 90 శాతం, బీసీ రైతులకు 80 శాతం, ఓసీ రైతులకు 5 ఎకరాల వరకు 80 శాతం, 5 ఎకరాలకు పైబడిన వారికి 70 శాతం సబ్సిడీ అందజేయబడుతుందని వివరించారు. అదనంగా ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు మొదటి నాలుగు సంవత్సరాల పాటు యాజమాన్య ఖర్చులు, అంతర పంటల సాగు కోసం ఎకరానికి 4,200 రూపాయల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేయబడుతుందని తెలిపారు. సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అంజనీ దేవి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. వరికి బదులుగా జొన్న, సజ్జ, రాగి, కందులు, పెసర, మినుములు, వేరుశెనగ, నువ్వులు, ఆముదం వంటి తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా దిగుబడి నష్టాలను తగ్గించవచ్చని తెలిపారు. అలాగే ఉద్యానవన శాఖ అధికారి కవిత మాట్లాడుతూ, ఎం ఐ డి హెచ్ పథకం కింద మామిడి, జామ, నిమ్మ, బత్తాయి, డ్రాగన్ ఫ్రూట్ వంటి పండ్ల తోటల ఏర్పాటుకు సబ్సిడీ అందజేయబడుతుందని తెలిపారు. అలాగే మల్చింగ్ వినియోగించే రైతులకు మరియు బంతిపూల సాగు చేసే రైతులకు ఎకరానికి 8,000 రూపాయల వరకు రాయితీ అందుబాటులో ఉందని వివరించి, రైతులు ఉద్యానవన శాఖ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏర్పుల వెంకటేష్ , ఉప సర్పంచ్ అంబటి సాయి , ఆయిల్‌ఫెడ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అంజనీ దేవి, వ్యవసాయ విస్తరణ అధికారి కిరణ్ , ఉద్యానవన విస్తరణ అధికారి నర్సింహ, ప్రశాంత్ పులిపల్పుల రాములు, రసూల్ , జడిగ సత్తయ్య, బాలయ్య పాల్గొన్నారు

# టేకుమట్లలో బీజేపీ ధర్నా.. కాంగ్రెస్ నిరసనలపై విమర్శలు



**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** ప్రధాని నరేంద్ర మోదీ నివాసం ముందు కాంగ్రెస్ చేపట్టిన నిరసనలకు వ్యతిరేకంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ తీరును ఖండిస్తూ చట్టవ్యవస్థను దెబ్బతీసే చర్యలను ప్రజలు సమర్థించరని అన్నారు.

ఢిల్లీలో జరిగిన ఘటనల్లో భద్రతా సిబ్బందిపై దాడులు జరగడం బాధాకరమని, అలాంటి సంఘటనలను సమర్థించే విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకుని నిందితులను అరెస్టు చేసిందని, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పరీక్షలను మళ్లీ నిర్వహించిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే నిరసనలు చేపట్టాలని, ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ రాజకీయ లబ్ధి కోసం ఆందోళనలను ఉపయోగించుకుంటోందని ఆరోపించారు. దేశంలో శాంతిభద్రతలు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు బీజేపీ కట్టుబడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేశెట్టి గోపాల్, మండల ఇన్‌చార్జి మోరే రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు కూర సురేందర్ రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# ప్రధానమంత్రి,కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి

**బీ,ఎస్,పి డిమాండ్**




**వరంగల్, అక్షిత బ్యూరో:** ఢిల్లీలో జరిగిన నీట్ పేపర్ లీక్ జంతర్ మంతర వద్ద విద్యార్థుల పై పోలీసుల లాటిచార్జ్ ఆర్ఎస్ఎస్ బిజెపి వైఖరి ఖండిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన చేపట్టారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బస్కె నాగరాజు మాట్లాడుతు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి దశలో పేపర్ లీక్ అయినప్పుడు నాటి ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు, నేడు ఆయనే క్రింద విద్యాశాఖ మంత్రిగా పనిచేస్తున్న కాలంలో విద్యార్థులు పేపర్ లీక్ వల్ల చనిపోవడం, నిరసన తెలుపుతున్న విద్యార్థుల పైన దాడి ఏమిటని ఇది లీకుల ప్రభుత్వమని ఎద్దేవా చేశారు, వెంటనే కేంద్ర విద్యా శాఖ మంత్రి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాజీనామా చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వస్కుల ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పోలేపక శ్రీధర్, కార్యదర్శి జన్ను మనోహర్ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జి జన్ను అనిల్ కుమార్, వనం మహేందర్, సాదిక్, లోకేష్, గోవర్ధన్, సమ్మయ్య, మరుపట్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అడవిదేవులపల్లిలో ఎస్ఐఆర్ సమీక్ష సమావేశం

**100 శాతం ఓటరు నమోదు లక్ష్యంగా పనిచేయాలి: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:** అడవిదేవులపల్లి మండల కేంద్రంలో శుక్రవారం మండలానికి చెందిన సర్పంచ్‌లు, బూత్ లెవల్ ఏజెంట్లు బీఎల్‌ఏలు తో నిర్వహించిన సమావేశంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బీఎల్ఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించి,అడవిదేవులపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో 100 శాతం ఓటరు నమోదు పూర్తయ్యేలా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. ఓటర్ల నమోదు,పేర్ల మార్పులు, చేర్పులు,తొలగింపుల ప్రక్రియలో అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితాకు దూరం కాకుండా ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి బీఎల్‌ఏ తమకు కేటాయించిన బూత్ పరిధిలో పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించి,ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్న ఎమ్మెల్యే,ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా సర్పంచ్‌లు,పార్టీ నాయకులు, బీఎల్ ఏలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు దీరావత్ స్కైలాబ్ నాయక్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాలు నాయక్,బండి నాగేశ్వరరావు, హనుమంతు, గుండా శ్రీను,బండి నరసింహారావు,కొర్ర అశోక్ నాయక్, హనుమయ్య,దస్రు,దేశ్య,మోతీలాల్, సోమా, హాము, స్వామి, లాలు,చిరంజీవి,జైలాల్,చంప్ల, సర్పంచ్‌లు,బూత్ లెవల్ ఏజెంట్లు బీఎల్‌ఏలు, ప్రజాప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావంతో వానకాలం 2026లో ప్రత్యామ్నాయ పంటలపై నక్కలపల్లిలో అవగాహన సదస్సు





**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి మండలం నక్కలపల్లి వ్యవసాయ శాఖ, నాగర్ కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వానకాలం 2026 సీజన్‌లో రైతులు సాగు చేయవలసిన ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన సదస్సు నక్కలపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సదస్సులో వ్యవసాయ శాస్త్రవేత్త శైలజ, హార్టికల్చర్ ఏఓ లక్ష్మణ్ నాయక్, మండల వ్యవసాయ అధికారి శిరీష, ఏఈఓ ఫరీద్, పాల్గొని రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ మొట్టె కురుమయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు నీటి అవసరం తక్కువగా ఉండే పంటలను ఎంచుకోవాలని సూచించారు. రైతులు సాగు చేయవలసిన ప్రత్యామ్నాయ పంటలు పప్పు ధాన్యాలు కంది, పెసర, మినుము, నూనె గింజలు, వేరుశనగ, నువ్వులు, ఆముదం చిరుధాన్యాలు జొన్న, సజ్జ, కొర్రలు, రాగులు, తక్కువ కాలపు రకాలు పత్తి, మొక్కజొన్న, విత్తన ఎంపిక, విత్తే సమయం, నీటి యాజమాన్యం, పంట బీమా, ప్రభుత్వ సబ్సిడీ పథకాల గురించి కూడా రైతులకు వివరించారు. వ్యవసాయ శాఖ సూచనల మేరకు సాగు చేస్తే నష్టాలు తగ్గి లాభాలు వస్తాయని అధికారులు తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని కోరారు. అలాగే అవగాహన సదస్సులో పాల్గొని పంటల గురించి క్లుప్తంగా వివరించిన వ్యవసాయ శాఖ అధికారులకు గ్రామ పెద్దలు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మేకల మల్లేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు శేఖర్, వార్డు సభ్యులు చిన్న నరసింహ, గ్రామ పెద్దలు ఈశ్వరయ్య, సూర్య చంద్ర రెడ్డి దస్తగిరి గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నారి యశ్న అన్నప్రాశన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, జూలై 24:** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వ్యక్తిగత సహాయకుడు (పీఏ) ఆలేటి రమేశ్ కుమార్తె యశ్న అన్నప్రాశన మహోత్సవం శుక్రవారం కుషాయి గూడలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిన్నారి యశ్నకు అన్నప్రాశనం సందర్భంగా ఆశీర్వాదాలు అందజేశారు. చిన్నారి ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో పెరిగి కుటుంబానికి, సమాజాని కి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆలేటి రమేశ్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, చిన్నారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆశీర్వదించారు. అన్నప్రాశన వేడుకను ఆధ్యాత్మిక వాతావరణంలో వేద మంత్రోచ్ఛారణల మధ్య సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన బంధుమిత్రులు చిన్నారిని ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి



**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, జూలై 24:** మేడ్చల్ నియోజక వర్గం కీసర మండలం చిర్యాల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి దిశగా ఎన్నో వినూత్న కార్యక్రమాలు అమలయ్యాయని, రాష్ట్ర ప్రజల సంక్షేమానికి ఆయన అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని మల్లారెడ్డి పేర్కొన్నారు. కేటీఆర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు పాల్గొని కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### శ్రీ అందోల్ మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలకేంద్రం దండు మల్కాపూర్ గ్రామ పరిధిలోని శ్రీ ఆందోల్ మైసమ్మ ఆలయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల సంఘం జేఏసీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు చేయించి దేవాలయ ఆవరణలో వారి చేతుల మీదుగా బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి చెట్లు నాటారు. అనంతరం గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ లో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ కేక్ కట్ చేసి కేటీఆర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మల్కాపురం గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్, నల్పరాజు రమేష్,రమణ గోని రఘు, కృష్ణ, ఏర్పుల రాజేష్, సుర్విలింగస్వామి గౌడ్, శేఖర్ గౌడ్, యాదగిరి,శంకర్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వికాసమే ధ్యేయం

### ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

### వాస్తాపూర్‌లో నూతన అంగన్వాడీ కేంద్రం ప్రారంభం...

### వట్టోలిలో రూ.37 లక్షలతో పాఠశాల ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ...

### మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట ఎమ్మెల్యే స్పష్టీకరణ





**లోకేశ్వరం, జూలై 24 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ముధోల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల జోరు. కొనసాగుతోంది.లోకేశ్వరం మండలంలోని వాస్తాపూర్‌లో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.అనంతరం వట్టోలి గ్రామంలో రూ.37 లక్షల వ్యయంతో చేపట్టనున్న ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఆయన



ప్రత్యేక భూమిపూజ నిర్వహించారు.

వాస్తాపూర్‌లో జరిగిన సభలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, మాట్లాడుతూ..గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్లు,డ్రైనేజీ,విద్యుత్ సమస్యలను శాశ్వత ప్రాతిపదికన,దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.నూతన ఈజీఎస్ పథకం కింద మండలంలోని ప్రతీ గ్రామానికి కమ్యూనిటీ హాళ్లు,కళ్యాణ మండపాలను మంజూరు చేయించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మలచడమే తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొంటూ.. చెరువుల మరమ్మతులు,లిఫ్ట్ ఇరిగేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి సాగునీటి సౌకర్యాలను మరింత విస్తృతం చేస్తామని భరోసానిచ్చారు. అలాగే,మండలంలోని ప్రధాన రహదారులన్నింటినీ త్వరలోనే అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

వట్టోలి గ్రామంలో రూ.37 లక్షలతో చేపట్టనున్న పాఠశాల ప్రహరీ నిర్మాణ పనుల భూమిపూజ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులకు మెరుగైన వాతావరణాన్ని, కార్పొరేట్ స్థాయి వసతులను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని ఆయన పునరుద్ఘాటించారు.

ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు,పార్టీ సీనియర్ నాయకులు, అంగన్వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు...

## సిరిసిల్లలో తెలంగాణలోనే తొలిసారిగా రోబో టీచర్ ప్రారంభం

### గీతానగర్ ప్రభుత్వ పాఠశాలలో రోబో టీచర్ ప్రవేశం

### ప్రభుత్వ పాఠశాలలో రోబో టీచర్‌తో వినూత్న విద్యా ప్రయోగం

### సిరిసిల్లలో విద్యకు సాంకేతిక హంగులు



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** తెలంగాణలోనే సిరిసిల్ల లో తొలిసారిగా రోబో టీచర్ ప్రారంభం సిరిసిల్ల పట్టణంలోని గీతానగర్ ప్రభుత్వ పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండస్ కంపెనీ, బెంగళూరు ఆధ్వర్యంలో ఈగల్ హ్యూమానాయిడ్ రోబో టీచర్‌ను ప్రారంభించారు. తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత చేరువ చేసేందుకు ఇది వినూత్న ప్రయత్నంగా నిర్వాహకులు పేర్కొన్నారు. రోబో టీచర్ ద్వారా విద్యార్థులకు ఆధునిక సాంకేతికతతో కూడిన బోధన అందడంతో పాటు, పాఠ్యాంశాలను ఆసక్తికరంగా నేర్చుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు.

విద్యలో సాంకేతికతను వినియోగించడంలో భాగంగానే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కొత్త అనుభవం, ఆధునిక బోధనా విధానం అందుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఇండస్ కంపెనీ డైరెక్టర్ విగ్నేష్ రావు, కమ్యూనిటీ ప్రాజెక్ట్ ఇంటర్నేషనల్ స్కూల్ హెచ్‌వైడీ సామ్యూల్ జోసెఫ్, కొండూరి రవీందర్ రావు, మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి, వేములు రాములు, ఆకుల చిన్న, నీరజ, పూర్ణచందర్, వైష్ణవి, భాగ్యలక్ష్మి, మంచె రేణుక, శ్రీనివాస్, బొల్లి రామ్మోహన్, అడగట్ల మాధవి, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ మిత్రులు...

### బీజేపీ అధ్యక్షుడు రామచంద్ర రావు

### బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం.. ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లో బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిధి గా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలు రహస్య మిత్రులన్నారు. రెండు పార్టీల అధికారం లో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారన్నారు. ప్రధాని మోదీ చేసిన ఏ కార్యక్రమం అయినా ఇరు పార్టీలు కలిసి వ్యతిరేకిస్తాయన్నారు. ధర్నా చౌక్ నే ఎత్తేయాలన్న బి ఆర్ ఎస్ పార్టీ వారి హాయంలో జరిగిన పేపర్ లీకేజి లు మర్చిపోయి ధర్నాలు చేస్తున్నారన్నారు. విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించ చేతకాని వాళ్ళు విద్యా వ్యవస్థ గురించి మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలు విద్యా వ్యవస్థ ను చిన్నాభిన్నం చెసాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులు రిటైర్మెంట్ అయితే బెనిఫిట్స్ ఇవ్వడం లేదన్నారు.ౣ=జ ఇవ్వడం లేదన్నారు. కాక్రోచ్ జనతా పార్టీ న్యాయ వ్యవస్థ ను ధ్వంసం చేయాలనే పెట్టారన్నారు.కాంగ్రెస్ పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ కలిసి విద్యార్థుల తో చెలగాటలు ఆడుతున్నాయన్నారు. దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనే కుట్రతోనే కాక్రోచ్ పార్టీ పన్నగాం అన్నారు. బంగ్లాదేశ్ లాంటి ఘటన భారత్ లో చేయాలనే కుట్ర జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయం లో 150 సార్లు అయిన పేపర్ లీకేజి ఘటనల్లో ఎంత మంది మంత్రులు రాజీనామా చేశారో చెప్పాలన్నారు. దాదాపు 13 లక్షల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. 12 వ స్థానం లో ఉన్న భారత్ ను 4 వ స్థానానికి తీసుకొచ్చిన ఘనత నరేంద్ర మోదీ ది అన్నారు. యుద్ధం నడుస్తున్న క్లిష్ట సమయం లో సైతం దేశాన్ని సమగ్రంగా నడిపిస్తున్నామన్నారు.

# అంతర్రాష్ట్ర సుపారీ గ్యాంగ్‌ను అరెస్ట్ చేసిన నిర్మల్ పోలీసులు

**నిర్మల్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్**



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** ప్రత్యేక పోలీసు బృందాల చాకచక్యంతో సంచలన హత్య కేసు చేదించినారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి ఉన్న నిర్మల్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన రెండు ప్రత్యేక పోలీసు బృందాలు హత్యకు సుపారీ తీసుకున్న నిందితులను చాకచక్యంగా అరెస్ట్ చేశాయి.

విశ్వసనీయ సమాచారం, సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీలు, కాల్ డేటా విశ్లేషణ తదితర ఆధారాలపై ప్రత్యేక బృందాలు విస్తృతంగా దర్యాప్తు చేపట్టి సుపారీ హంతకులను అదుపులోకి తీసుకున్నాయి. నిందితుల వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన స్కార్పియో కారు, ఒక మోటార్ సైకిల్, రెండు కత్తులు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నాయి.

దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, ఈ హత్యకు ప్రధాన కుట్రదారుగా మృతుడు అస్లాం ఖాన్ సవితి తల్లి అన్వరీ బేగం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. విచారణలో ఆమె తన సవితి కుమారుడు అస్లాం ఖాన్‌తో అక్రమ సంబంధం కొనసాగించినట్లు తేలింది. ఇటీవల అస్లాం ఖాన్ తాను అందరిలాగే వివాహం చేసుకుని కుటుంబ జీవితం గడపాలని, పిల్లలను కనాలని నిర్ణయించుకున్నట్లు ఆమెకు చెప్పాడు. దీనికి అన్వరీ బేగం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, వివాహం చేసుకోవద్దని, తమ సంబంధం ఇలాగే కొనసాగాలని, అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తానని, ఒకవేళ వివాహం చేసుకుంటే చంపిస్తానని హెచ్చరించినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

ఈ విషయాన్ని అస్లాం ఖాన్ తన బాబాయి అంజాద్ ఖాన్‌కు తెలియజేయడంతో కుటుంబ సభ్యులకు, బంధువులకు వీరి సంబంధం గురించి తెలిసి వివాదాలు చోటుచేసుకున్నాయి. అనంతరం అస్లాం ఖాన్ భయంతో వైఎస్సార్ కాలనీలో నివసిస్తున్న తన బాబాయి అంజాద్ ఖాన్ వద్దకు వెళ్లి అక్కడే ఉంటూ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.

తన అక్రమ సంబంధం కుటుంబ సభ్యులకు, బంధువులకు, కాలనీలోని ఇతరులకు తెలిసి పరువు పోయిందనే ఆగ్రహంతో పాటు, అస్లాం ఖాన్ తనను విడిచి మరో యువతిని వివాహం చేసుకుని వెళ్లిపోతాడనే కక్షతో అన్వరీ బేగం అతనిని హత్య చేయాలని నిర్ణయించుకుంది.

ఈ క్రమంలో మహారాష్ట్రకు చెందిన తన పరిచయస్తుడు ముఖీద్‌తో అస్లాం ఖాన్‌ను హత్య చేస్తే రూ.6 లక్షలు ఇస్తానని సుపారీ ఒప్పందం కుదుర్చుకుంది. అందులో భాగంగా రూ.50 వేల అడ్వాన్స్ చెల్లించి, హత్య అనంతరం మిగిలిన మొత్తం చెల్లిస్తానని ఒప్పందం చేసుకుంది. అంతేకాకుండా అస్లాం ఖాన్‌కు సంబంధించిన ఫోటోలు, వ్యక్తిగత వివరాలను ముఖీద్‌కు అందజేసింది. అలాగే తన స్వంత తమ్ముడు షేక్ మహమ్మద్కు ఆర్థిక సహాయం చేస్తానని చెప్పి హత్య కుట్రలో భాగస్వామిని చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

**మొదటి హత్యాయత్నం విఫలం**

సుపారీ తీసుకున్న నిందితులు ముఖీద్, అఫ్రోజ్, సాయినాథ్ పవార్లు 01.07.2026న నిర్మల్‌కు వచ్చి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అస్లాం ఖాన్‌ను హత్య చేయడానికి ప్రయత్నించారు. అయితే అక్కడ ప్రజలు అధిక సంఖ్యలో ఉండటంతో తమ ప్రయత్నాన్ని విరమించుకుని తిరిగి మహారాష్ట్రకు వెళ్లిపోయారు.

**హత్య జరిగిన తీరు**

మొదటి ప్రయత్నం విఫలమైన అనంతరం నిందితులు మరోసారి హత్యకు పక్కా ప్రణాళిక రూపొందించారు. తేదీ 14.07.2026న నిందితులు ముఖీద్, అఫ్రోజ్, షేక్ షాహిద్, సల్మాన్, సాయినాథ్ పవార్లు కిరాయికి తీసుకున్న స్కార్పియో వాహనంలో మహారాష్ట్ర నుంచి బయలుదేరి భోకర్, భైంసా మీదుగా 15.07.2026 ఉదయం సుమారు 5.00 గంటలకు దిలావర్‌పూర్ టోల్‌ప్లాజా వద్దకు చేరుకున్నారు. అక్కడ టోల్ రుసుము చెల్లించిన అనంతరం గుర్తింపు రాకుండా ఉండేందుకు వాహనం నంబర్ ప్లేట్ చివరి అంకె 6ను తొలగించారు.

ఈ కేసు ఛేదనలో విశేష కృషి చేసి, కీలక సమాచారాన్ని అందించి దర్యాప్తుకు సహకరించిన భైంసా ఏఎస్పీ శ్రీ సాయి కిరణ్, ఐపీఎస్, ముథోల్ సీఐ శ్రీ రవీంద్ర నాయక్, లోకేశ్వరం ఎస్సై శ్రీ అశోక్, కుబీర్ ఎస్సై శ్రీ కృష్ణారెడ్డిలను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సమన్వయం, అంకితభావంతో విధులు నిర్వహించాలని ఆమె సూచించారు.

# నీట్ పేపర్ లీకేజీపై రాహుల్ పోరాటం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించడం లేదా..

**సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం స్పందించి సంబంధిత శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను తొలగించాలని దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు పార్లమెంటులో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న పోరాటం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి కనబడడం లేదా, అదే డిమాండ్ కరీంనగర్ లో వామపక్ష ఇతర విద్యార్థి సంఘాలు ఆందోళన నిర్వహిస్తుంటే ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను ఉసిగొల్పి విద్యార్థి సంఘాల నేతలను అక్రమంగా,ముందస్తుగా, ఆందోళన ప్రదేశాల్లో అరెస్టులు చేపించడాన్ని సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.నీట్ పేపర్ లీక్ అయినప్పటి నుండి దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు ఉద్యమాలు నిర్వహిస్తున్నాయని, అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చలనం లేకపోవడంతో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఇతర సంస్థల వారు,సామాజిక వేత్తలు గత మూడు రోజుల క్రితం దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన నిర్వహిస్తుంటే వారిపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ఆదేశాలతో ఆందోళన కారులపై పాషవికంగా లాఠీఛార్జ్ చేసి,బాష్పవాయువు ప్రయోగించి, పెల్లేట్ల వర్షం కురిపించి నిరసన కారుల ముఖం,ఛాతీ,మెడ,భుజాల్లో బుల్లెట్స్ ను దింపడం దుర్మార్గమని,ఆ పోరాటంలో ఒక అమ్మాయి మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. ఆ ఆందోళనను చూసి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, పార్లమెంట్ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్వయంగా ప్రధాని ఇంటి ముందు ఆందోళనకు దిగడం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కూడా ఇదే అంశంపై ఆందోళన చేసిందని,ఒక్క విద్యార్థి సంఘాలు పోరాటాలు చేస్తే మాత్రం రాష్ట్ర ప్రభుత్వం వారిని ఎందుకు అరెస్ట్ చేస్తుందో,ఉద్యమాలను ఎందుకు అణచివేస్తుందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కరీంనగర్ లో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం కాదని, బీజేపీ కనుసన్నల్లో పరిపాలన సాగుతుందని, కాంగ్రెస్ కేవలం కీలు బొమ్మలాగా ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్ కు పిలుపునిస్తే ఎక్కడా కూడా విద్యార్థి సంఘాల నేతలను అరెస్ట్ చేయలేదని,కేవలం కరీంనగర్ లో మాత్రమే బీజేపీ నేతలు చెప్పినట్లు ఇక్కడి పోలీసులు నడుస్తున్నట్లుగా అనుమానం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఇక నుండైనా అక్రమ అరెస్టులు చేయవద్దని,విద్యార్థి సంఘాలు నిర్వహించే ఉద్యమాలు కేవలం విద్యార్థుల భవిష్యత్ కోసమే తప్ప స్వార్థ రాజకీయాలు చేయడానికి కాదనే విషయం పాలక ప్రభుత్వాలు గుర్తుంచుకోవాలని పంజాల శ్రీనివాస్ హితవు పలికారు.

## వరంగల్ వెస్ట్ వార్ రూమ్ ను పరిశీలించిన హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమన్వయం, క్షేత్రస్థాయి వ్యూహాల పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన "వరంగల్ వెస్ట్ వార్ రూమ్"ను హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ నాసీర్ అహ్మద్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

వార్ రూమ్‌లో జరుగుతున్న ఐటీ, సోషల్ మీడియా, డేటా మేనేజ్‌మెంట్, నియోజకవర్గాల వారీగా సాగుతున్న సమన్వయ పనులను వారు నిశితంగా పరిశీలించి, అక్కడి సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. క్షేత్రస్థాయి నుండి వచ్చే సమాచారాన్ని ఎప్పటికప్పుడు క్రోడీకరిస్తూ, పార్టీ శ్రేణులను అప్రమత్తం చేయడంలో వార్ రూమ్ పాత్ర అత్యంత కీలకమైనదని ఈ సందర్భంగా నేతలు పేర్కొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం

**చౌటుప్పల్ కేజీబీవీలో పోస్ట్ కార్డుల సేకరణ...**

**టీఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ పరమేశం**



**చౌటుప్పల్ / అక్షిత న్యూస్:** రాష్ట్రంలోనికేజీవీబీలలో, అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్లలో పనిచేస్తున్న బోధన బోధనేతర సిబ్బంది, సమగ్ర శిక్షణ సిబ్బంది సమస్యలపై టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యం లో పోస్ట్ కార్డుల ద్వారా సమస్యల తీవ్రతను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకపోవడం కోసం యాదాద్రి భువనగిరి జిల్లా టీఎస్ యుటిఎఫ్ చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ పరమే శం ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమ యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో పని చేసే బోధన,బోధనేతర సిబ్బంది, సమగ్ర శిక్షణ సిబ్బంది నుండి రాసిన ఉత్తరాలను సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కేజీబీవీ, సమగ్ర శిక్షణలో పని చేస్తున్నటువంటి సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం, సర్వీస్ రెగ్యులరైజేషన్ చేయాలని , మినిమం టైం స్కేల్ ఇంప్లిమెంట్ చేయాలని,29 రోజుల సమ్మె కాలం వేతనం చెల్లించాలని, ఆరోగ్య పథకంలో వీరిని కూడా భాగ్యస్వామ్యం చేయాలని, కేర్ టేకర్ నియమించి ఉపాధ్యాయ సిబ్బందిని రాత్రి విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల టిఎస్ యుటిఎఫ్ సీనియర్ సభ్యులు పి. జంగాచారీ ,కేజీవీబీ ఇంచార్జ్ ప్రమీల ,టీచర్లు,ఎమ్మార్పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ ఒక చెట్టు తలకొండపల్లిని హరిత గ్రామంగా తీర్చిదిద్దుతాం

**సర్పంచుల సంఘం తలకొండపల్లి మండల అధ్యక్షులు సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్**



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో పచ్చదనం పెంపు లక్ష్యంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఇంటింటికి చెట్టు కార్యక్రమాన్ని సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్ద ఒక చెట్టును పెంచే బాధ్యత తీసుకోవాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. వాతావరణ మార్పులు,పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని తలకొండపల్లి గ్రామాన్ని హరిత గ్రామంలో తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్,ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్ ముదిరాజ్,సెక్రటరీ సత్యం సార్,వార్డు సభ్యులు జ్యోతిడకిషోర్,వెంకటేష్ యాదవ్,తిరుమని రవి గౌడ్,ఎరుకలి దశరథ్,మల్లేష్, నర్సింహా,వాసు,శ్రీను చంద్రయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## రాజురా రామాలయ నిర్మాణానికి రూ.50 లక్షల నిధులు మంజూరు...



**లోకేశ్వరం, జూలై 24 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని రాజురా గ్రామంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న శ్రీ రామాలయ నిర్మాణానికి రూ.50 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన టెండర్ ప్రక్రియ కూడా పూర్తయినట్లు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, తెలిపారు.శుక్రవారం భైంసాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజురా గ్రామస్తులకు ఆయన నిధుల మంజూరు పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించి,కృతజ్ఞతలు తెలిపారు.ఆలయ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మన్మద్‌లో ఘనంగా వైద్య శిబిరం.. విద్యార్థులకు దుస్తుల పంపిణీ

### సర్పంచ్ బయమొల్ల లలిత భోజన్న



**లోకేశ్వరం, జూలై 24 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ప్రజల ఆరోగ్యామే ధ్యేయంగా మన్మద్ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు.సర్పంచ్ బయమొల్ల లలిత భోజన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ మెడికల్ క్యాంప్‌లో గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేశారు.గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు.స్థానిక అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు నూతన వస్త్రాలను పంపిణీ చేసి వారిలో ఉత్సాహం నింపారు.గ్రామంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలకు చెక్ పెడుతూ.. నూతన కరెంట్ స్తంభాలను ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో విడిసి ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, ఉపసర్పంచ్ గీతా భవాని సాయిప్రసాద్,పంచాయతీ కార్యదర్శి సుప్రియ,వార్డు సభ్యులు భోజన్న,రాజు, సంగెం సాయి తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** నందిగామ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు కేటీఆర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ యువనేత, మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ మాజీ సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, శ్రవణ్ కుమార్ , పద్మా రెడ్డి, చేగుర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ తదితరులు హాజరై కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

# తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

### కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా

### పైపులైన్ లీకేజీలు, అక్రమ నల్లా కనెక్షన్లను అరికట్టాలి



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** ఎల్ నినో ప్రభావంతో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. మిషన్ భగీరథతో పాటు ఇతర తాగునీటి సరఫరా వ్యవస్థల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ అధికారులతో తాగునీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీల పరిధిలో రోజువారీ నీటి అవసరాలు, సరఫరా పరిస్థితులు, నీటి పొదుపు కోసం చేపడుతున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా తాగునీటి పైపులైన్లకు లీకేజీలు ఏర్పడితే వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. వార్డుల వారీగా పనిచేస్తున్న బోర్లు, వినియోగంలో లేని బోర్లను గుర్తించి అవసరమైన మరమ్మతులు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.

కార్పొరేషన్ పరిధిలోని కొత్తపల్లి,ఎలగందుల, బొమ్మకల్, విద్యారణ్యపురి, అలుగునూరు, చింతకుంట ప్రాంతాలతో పాటు ఇటీవల విలీనమైన గ్రామాల్లో తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే జమ్మికుంట, హుజురాబాద్, చొప్పదండి మున్సిపాలిటీలు, గంగాధర, గన్నేరువరం మండలాల్లో నీటి అవసరాలు, వినియోగం, సరఫరా పరిస్థితులను సమీక్షించారు.ఎల్ఎండీ రిజర్వాయర్‌లో నీటి నిల్వలను ప్రతిరోజూ పర్యవేక్షించాలని, డెడ్ స్టోరేజ్ పరిస్థితి ఏర్పడకముందే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గన్నేరువరం మండలంలోని హనుమాజిపల్లి--జంగంపల్లి ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు. అలాగే గంగాధర మండలంలోని నారాయణపూర్ చెరువు నీటిని గంగాధర, చొప్పదండి మండలాల తాగునీటి అవసరాలకు వినియోగించే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించారు.సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా ఓవర్‌హెడ్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, పైపులైన్ లీకేజీలు, నిర్వహణ లోపాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ నల్లా కనెక్షన్లను తొలగించి నీటి వృథాను అరికట్టాలని అధికారులకు ఆదేశించారు.

జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లో నీటి పొదుపుపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించాలని, అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈలు రామ్‌కుమార్, సందీప్‌కుమార్, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్‌రావు, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీక్‌పై కాజీపేట చౌరస్తాలో కాంగ్రెస్ రాస్తారోకో

### రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టులను ఖండించిన కాంగ్రెస్ నేతలు

**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన నీట్ పేపర్ లీక్ వ్యవహారాన్ని నిరసిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ కాజీపేట చౌరస్తాలో ఈరోజు కాజీపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం, రాస్తారోకో నిర్వహించారు.

ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష నాయకుల అరెస్టులను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. అలాగే నీట్ పేపర్ లీక్ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా






చేయాలని డిమాండ్ చేశారు.

ఈ నిరసన కార్యక్రమం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఆదేశాలతో “విద్యార్థుల పక్షాన మేమున్నాం” అనే నినాదంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పూర్తిగా కోల్పోయిన కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల విశ్వాసాన్ని దెబ్బతీసిందని విమర్శించారు. వరుసగా పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ కావడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థుల కష్టాన్ని, వారి కలలను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, వెంటనే నీట్ పేపర్ లీక్ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నిరసన అనంతరం రాస్తారోకోలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని కాజీపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కాజీపేట సీఐ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో పోలీసులు తరలించారు.

ఈ కార్యక్రమంలో 62, 63, 47 డివిజన్లకు చెందిన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధితుల కృతజ్ఞతల మధ్య

# మొబైల్ ఫోన్ రికవరీ మేళా

**65 లక్షల విలువైన 236 పోయిన, చోరీ మొబైల్స్ రికవరీ బాధితుల ముఖాల్లో చిరునవ్వులు**

**జిల్లాలో ఇప్పటివరకు 500 మొబైల్ ఫోన్లు బాధితులకు అప్పగించిన వనపర్తి పోలీసులు**

**మొబైల్ ఫోన్ పోయిందా. సీఈఐఆర్ లో ఫిర్యాదు చేయాలి**

**పోగొట్టుకున్న మొబైల్స్ తిరిగి పొంది సంతోషం వ్యక్తం చేసి, జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేసిన బాధితులు**

**జిల్లాలో బాధితులు పోగొట్టుకున్న/చోరికి గురైన (65 లక్షల విలువ గల) 236 మొబైల్ ఫోన్లు బాధితులకు తిరిగి అందజేత**

**జిల్లా ఎస్పీ సునీత రెడ్డి**





**వనపర్తి అక్షిత ప్రతినిధి :** ప్రజల కష్టార్జిత ఆస్తిని తిరిగి వారికి చేర్చడం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే బాధ్యత కూడా. ఆధునిక సాంకేతికతను సమర్ధంగా వినియోగిస్తూ సీఈఐఆర్ వ్యవస్థ ద్వారా పోయిన, చోరీకి గురైన మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అందించడం వనపర్తి జిల్లా పోలీసుల సేవాభావానికి నిదర్శనమని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి అన్నారు.

ప్రస్తుత సమాజంలో మొబైల్ ఫోన్ లేనిదే ఎలాంటి పని జరగని సందర్భంలో మన కు అత్యంత విలువైనది, తక్కువ సమయంలో ఎక్కువ పని చేసే సాంకేతిక పరికరం మొబైల్ ఫోన్. మొబైల్ ఫోన్లో అన్ని వివరాలు, అన్ని జ్ఞాపకాలు, అన్ని లావాదేవీలకు సంబంధించిన అప్లికేషన్లు ఉంటాయి, సాధారణంగా ప్రజలు మొబైల్ ఫోన్లు పోగొట్టుకోవడం, దొంగలించబడటం జరుగుతుంది. తిరిగి వాటిని సంపాదించాలంటే, తిరిగి వాటిని సంపాదించాలంటే, ఈ సందర్భంలో బాధితులు వెంటనే వెబ్సైట్ లో లేదా దగ్గర్లో ఉన్న పోలీస్టేషన్లో సంప్రదించాలని ఎస్పీ తెలియజేశారు. శుక్రవారం రోజున జిల్లా పోలీసు కార్యాలయం సమావేశ భవనంలో మొబైల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో ప్రజలు వివిధ బాధితులు దాదాపు మధ్యతరగతి కుటుంబీకులు, బీదవారు వారు ఎంతగానో కష్టపడి కొనుకుని వివిధ రూపాల్లో పోగొట్టుకున్న, దొంగలించబడిన, మొబైల్ ఫోన్లను తిరిగి సంపాదించడం కోసం జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ప్రత్యేక చొరవతో వనపర్తి సిసిఎస్ సీఐ, పవార్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలోని కొత్తకోట, వనపర్తి, ఆత్మకూరు, 3సర్కిళ్ళ నుంచి 10మంది అధికారుల సిబ్బందితో కలిసి 3 ప్రత్యేక రికవరీ బృందాలను ఏర్పాటు చేసి నెల రోజుల వ్యవధిలో దాదాపు వివిధ రాష్ట్రాల నుండి జిల్లాలో మొబైల్ ఫోన్లను రికవరీ చేసి పోగొట్టుకున్న, చోరీకి గురైనటువంటి బాధితులకు 236 మొబైల్ ఫోన్లు (దాదాపు 65 లక్షల విలువ చేసే ) వివిధ ప్రాంతాల నుండి తెప్పించి బాధితులకు తిరిగి అందజేశారు, అట్టి మొబైల్ ఫోన్లు, తెలంగాణ - 196 (ఫోన్లు), ఆంధ్రప్రదేశ్ -15, కర్ణాటక- 08 , కేరళ-02 , మధ్యప్రదేశ్-06, మహారాష్ట్ర -- 09 , రాష్ట్రాల నుండి ఈ మొబైల్స్ ను రికవరీ చేశారు. జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటివరకు 500 మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందజేయడం జరిగిందని తెలియదు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని పోగొట్టుకున్నటువంటి మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టి బాధితులకు అందజేయడం జరుగుతుందని ఎస్పీ హామీ ఇచ్చారు. బాధితులు మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని ఫిర్యాదుకు ఎలాంటి మీసేవ సెంటర్లలో చలాన్లు కట్టవలసిన అవసరం లేదని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యవసరమైనది, దీనిని కమ్యూనికేషన్ కోసం, ఆన్లైన్ విద్య కోసం వినియోగిస్తున్నాం, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు మొదలైన వంటివి ఫోన్ లో నిక్షిప్తం చేసుకుంటున్నాము అన్నారు, మొబైల్ చోరికి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుంది. నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతున్నారు. సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై (డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్) సియిఐఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఈపోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని ఎస్పీ వివరించారు. ఒక్కో మొబైల్ రికవరీ చేయడానికి సైబర్ వారియర్స్ పోలీస్, టెక్నికల్ టీం పోలీసు సిబ్బంది చాలా కృషి చేశారు. పోలీసు ప్రజల ఆస్తుల రక్షణలో అనుక్షణం ప్రజల పక్షాన పని చేస్తుంది, తప్పుడు ప్రవర్తన కలిగిన వ్యక్తులకు, నేరాలకు పాల్పడే వారికి ఫ్రెండ్లీ పోలీస్ ఉండదు, సామాన్యుల పట్ల మాత్రమే ఫ్రెండ్లీ పోలీస్ అన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సియిఐఆర్ పోర్టల్ నందు నమోదుచేసి , సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇచ్చి మొబైల్ ను బ్లాక్ చేయించాలన్నారు. ప్రజలు, వినియోగదారులు ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ చోరీ మొబైల్స్ రికవరీలో ప్రతిభ చూపిన సీసీఎస్, పోలీసు మరియు ప్రత్యేక పోలీసు బృందాలు సిసిఎస్ సీఐ, పవార్ అశోక్ కుమార్, ఎస్సై, రామరాజు, ఏఎస్సై, తిరుపతిరెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు ఎన్.రాజగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణయ్య, బాలయ్య, రాఘవేందర్, కానిస్టేబుళ్లు బెద్దడి స్వామి, మురళి కృష్ణ, సమరసింహారెడ్డి, మురళి, సత్యనారాయణ, భూపాల్ లను ఎస్పీ క్యాష్ రివార్డ్ అందజేసి ప్రత్యేకంగా అబినధించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, గిరిబాబు, వనపర్తి డిసిఆర్బీ డిఎస్పీ, బాలాజీ నాయక్, సిసిఎస్ సీఐ, పవార్ అశోక్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, వనపర్తి సీఐ, సుగంధర రత్నం, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, వనపర్తి సిసిఎస్ ఏఎస్సై, తిరుపతి రెడ్డి, ప్రత్యేక బృందం పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తలసాని వెంకట చల్మా రెడ్డి



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన ఊడల మల్లమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తలసాని వెంకట చల్మా రెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించి,తన వంతు సహాయంగా రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా, గత వారం రోజుల క్రితం మృతి చెందిన మార్చాల గ్రామానికి చెందిన యం డి.ఖలీల్ కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి,వారికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ధైర్యం చెబుతూ, కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని,ఆపదలో ఉన్న కుటుంబాలకు తక్షణమే స్పందించి ఆర్థిక సహాయం అందించడం,మానవతా దృక్పథంతో ప్రజలకు అండగా నిలుస్తనని ,తలసాని వెంకట చల్మా రెడ్డి,అన్నారు,కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ నిజామోద్దీన్, వార్డు సభ్యులు సందడి పర్వత్ రెడ్డి,అనురాధ జంగయ్య గౌడ్,సికిందర్ మాజీ వార్డు సభ్యులు అదిరాల వెంకటయ్య,తాండ్ర వెంకటయ్య,దున్న భాస్కర్, దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షులు మార్గాల రవి,ఏ. రాంరెడ్డి పలుచ రామచంద్రయ్యా గౌడ్,పోలే రవి, మేకల పాండు, గంజి వజ్రం,ఖాజమైనుద్దీన్,రామస్వామి,సాబేర్,ఆవ తిరుపతయ్య,ఫక్రుద్దీన్, మేకల కుర్మయ్య,చెదురుపల్లి హరిక్రిష్ణ, మేకల స్వామి,అయ్యుభ్, ప్రేమ్ కుమార్,పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సర్పంచ్, ఉపసర్పంచ్ సొంత నిధులు

**తిరుమలగిరి మండలంలో ప్రశంసనీయమైన కార్యక్రమం**

**ఎమ్మెల్యే, ఎంపీల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాం.. సర్పంచ్ ధారావత్ చిరంజీవి**



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల పరిధిలోని రాఘాపురం గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో విద్యార్థుల సౌకర్యార్థం సర్పంచ్, ఉపసర్పంచ్‌లు తమ సొంత ఖర్చులతో మొర్రం పోయించి, పాఠశాల బాగునకు చొరవ చూపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకావత్ రాందాస్, పాఠశాల పిల్లలు, మరియు తల్లిదండ్రుల తరఫున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, పాఠశాల సమస్యను గుర్తించి తక్షణమే స్పందించిన గ్రామ సర్పంచ్ శ్రీ ధారావత్ చిరంజీవి గారు మరియు గౌరవ ఉపసర్పంచ్ వారు తమ సొంత నిధులను వెచ్చించి పాఠశాల ఆవరణను సరిచేయించడం అభినందనీయమన్నారు.

ప్రస్తుత ప్రజా పాలనలో స్థానిక శాసనసభ్యులు (ఎమ్మెల్యే) శ్రీ మందుల సామేలు , మరియు పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి పూర్తి సహాయ సహకారాలతో రాఘాపురం గ్రామానికి మరిన్ని నిధులు తీసుకువస్తామని, రాబోయే రోజుల్లో ఇంకా మరెన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయికి చేర్చి, గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్ది చూపిస్తానని సర్పంచ్ చిరంజీవి గారు ధీమా వ్యక్తం చేసినట్లు ప్రధానోపాధ్యాయులు ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లాలో ఆయుష్ వైద్య సేవలు అభివృద్ధి చెందాలి

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** వరంగల్ జిల్లాలో ఆయుష్ వైద్య సేవల అభివృద్ధి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. ప్రధానంగా జిల్లాలో ఆయుష్ వైద్య సేవల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంత మేర నిధులు కేటాయించింది? ఎలాంటి మౌలిక వసతులు కల్పించింది? ఆయుష్ సేవలను సాధారణ వైద్య వ్యవస్థతో ఎలా అనుసంధానం చేస్తోంది? అనే అంశాలపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్న లేవనెత్తారు.

ఈ మేరకు వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావు జాధవ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. జాతీయ ఆయుష్ మిషన్ (ఎన్ఏఎం) కింద వరంగల్ జిల్లాలోని తొమ్మిది ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల భవనాల మరమ్మతులు, తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలు, శాశ్వత యోగా షెడ్ల నిర్మాణానికి కేంద్రం మద్దతు అందించినట్లు మంత్రి తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రిలో అదనపు బ్లాక్ నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆయుర్వేద బోధనా ఆసుపత్రి, ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల అభివృద్ధితో పాటు తొమ్మిది ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, రెండు ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరీలకు అవసరమైన మందుల సరఫరా కోసం గత మూడు ఆర్థిక సంవత్సరాల్లో కేంద్రం గణనీయమైన నిధులు విడుదల చేసినట్లు వెల్లడించారు.

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ,వరంగల్ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో ఆయుష్ వ్యవస్థ కీలక పాత్ర పోషించాలన్నారు. జిల్లాలో ఆయుర్వేదం, యోగా, హోమియోపతి తదితర ప్రత్యామ్నాయ వైద్య విధానాల విస్తరణకు అవసరమైన నిధులు, మౌలిక వసతులు మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని, ఆయుష్ సేవలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించే విధంగా కేంద్రం కృషి చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
శనివారం |25| జూలై| 2026

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తకోట పట్టణంలోబంద్ విజయవంతం



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** నీట్ పరీక్ష లీకేజ్ కి నిరసనగా కొత్తకోటలో బిఆరెస్ పార్టీ పిలుపు మేరకు చేపట్టిన విద్యాసంస్థలు బంద్ ప్రశాంతంగా ముగిసిందని బిఆరెస్ యూత్ విభాగం నాయకులు శాంతిరాజ్ అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కొత్తకోటలో అయన మాట్లాడుతూ నీట్ పరీక్ష లీకేజ్ కి నిరసనగా ఢిల్లీ లోని జంతర్ మంతర్ వేదికగా ఉద్యమించిన విద్యార్థులపై పోలీసుల లాఠీ చార్జ్ నీ అత్యంత హేయమైన చర్యగా భావించి దేశ వ్యాప్తంగా విద్యాలయాల బంద్ కు విద్యార్థి సంఘాల పిలుపుకు తెలంగాణ రాష్ట్రం లో మద్దతు తెలుపిన కాలేజీల యాజమాన్యం పూర్తిగా సహకరించి బంద్ విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షల లికేజీలో పూర్తిగా విఫలం చెందిందని మండిపడ్డారు. అందుకు సంబందించిన విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చెయాలనీ డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని పోలీసులతో ఇష్టం వచ్చినట్టు విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయించడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని టౌన్ అంతా తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు అన్ని కాలేజీలు పరిశీలించి కొన్ని కాలేజీలు తెరిచి ఉండగా శాంతియుతంగా యాజమాన్యాలతో చర్చించి కాలేజీలను బంద్ చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వికాస్, పట్టణ సంయుక్త కార్యదర్శి మహేష్, పట్టణ యూత్ విభాగం అధ్యక్షుడు రాజ్ కుమార్ చింటూ, పట్టణ యూత్ విభాగం మండల అధ్యక్షుడు పసుపుల నెహ్రూ, పార్టీ సీనియర్ యూత్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి రవి కుమార్, 15వ వార్డు యూత్ అధ్యక్షులు సాదిక్, 5వ వార్డ్ యూత్ నాయకులు తిరుపతి, యువ నాయకులు జనుంపల్లి వినోద్, షకీల్,అశోక్, వినోద్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## రైతు చెమటకు గౌరవంగా.. పొలంలో కేటీఆర్ జన్మదిన సంబరాలు

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**వ్యవసాయ క్షేత్రంలో వినూత్నంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు...**




**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ నియోజకవర్గంలోని లింగారెడ్డిగూడ గ్రామంలో మాజీ సర్పంచ్ భీశ్వ మాధవి -- రామకృష్ణ దంపతుల వ్యవసాయ క్షేత్రంలో వినూత్నంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రైతు సంక్షేమం, తెలంగాణ అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో కేటీఆర్ చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. రైతును గౌరవించే భావనతో వ్యవసాయ క్షేత్రంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కేటీఆర్ మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని బీఆర్ఎస్ శ్రేణులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, మాజీ ఎస్సి ఎస్టీ కమీషన్ సభ్యులు రాంబాల్ నాయక్, మాజీ సహకార యూనియన్ కార్పోరేషన్ చైర్మన్ రాజవరప్రసాద్, మాజీ స్త్రీ శిశు సంక్షేమ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, మాజీ మార్కెట్ చైర్మన్లు, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు, మండల, గ్రామ, వార్డు పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నీతి తారా పోర్టల్ ద్వారా జిల్లాలో సమగ్ర అభివృద్ధి

# లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్**





**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** నీతి ఆయోగ్ అమలు చేస్తున్న ఆకాంక్షిత జిల్లాల కార్యక్రమం, ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయడంలో నీతి తారా పోర్టల్ కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నీతి తారా పోర్టల్ వినియోగం, డేటా ఎంట్రీ, డేటా పర్యవేక్షణ, విశ్లేషణలపై జిల్లా స్థాయి అధికారులు, సాంకేతిక



సిబ్బందికి నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలకు సంబంధించిన కీలక పనితీరు సూచికలను నిరంతరం పోర్టల్‌లో నమోదు చేసి, వాటిని విశ్లేషించడం ద్వారా జిల్లాలోని అభివృద్ధి సూచీల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించవచ్చని తెలిపారు. డేటా ఆధారిత ప్రణాళికలు రూపొందించడం, లోపాలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టడం, ప్రభుత్వ పథకాల అమలును మరింత సమర్థవంతంగా నిర్వహించడంలో నీతి తారా పోర్టల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, పోర్టల్‌లో సమాచారాన్ని సకాలంలో నమోదు చేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో నీతి తారా పోర్టల్ వినియోగ విధానం, డేటా మానిటరింగ్, నివేదికల విశ్లేషణ, సాంకేతిక అంశాలపై అధికారులకు సమగ్ర అవగాహన కల్పించడం జరుగుతుందని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు

ఈ కార్యక్రమంలో ఈడిఎం గౌతం రాజ్, ఏబీఎఫ్ డా. బాలరాజు రాజారాం, ఈడి.సిఈఎల్ మాస్టర్ ట్రైనర్ నర్సింగ్ దాస్, ఎడెల్ టెక్నికల్ అసిస్టెంట్ ఉదయ్, సంబంధిత ప్రతినిధులు, జిల్లాలోని వివిధ శాఖల సాంకేతిక సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## జనం మెచ్చిన నేత కేటీఆర్

**మమతలో ఘనంగా జన్మదిన వేడుకలు**

**పువ్వాడ ఆధ్వర్యంలో కేక్ కటింగ్. అభిమానుల రక్తదానం**

**విజనరీ లీడర్‌కు శుభాకాంక్షల వెల్లువ**





**ఖమ్మం/అక్షిత బ్యూరో:** తెలంగాణను ఐటీ పారిశ్రామిక రంగాల్లో ప్రపంచపటంలో నిలిపి నవతరం ఆలోచనలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన విజనరీ లీడర్ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలు ఖమ్మం నగరంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఖమ్మంలోని మమత హాస్పిటల్ ఆవరణలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. నాయకులు అభిమానుల నడుమ సంబరాలు అంబరాన్నంటాయి. వేడుకలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో నిర్వహించిన రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు యవత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి తమ నాయకుడిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం మాట్లాడుతూ తెలంగాణను అభివృద్ధి పథంలో పరుగులు తీర్పించిన యువ నాయకుడు కేటీఆర్ ఐటీ, పరిశ్రమల రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టి లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. నవతరం రాజకీయాలకు కేటీఆర్ ఒక దిక్సూచిలా నిలిచారని కొనియాడారు. పట్టుదల భవిష్యత్ ప్రణాళిక ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్న నాయకుడు కేటీఆర్ అన్నారు. ఆయన మరెన్నో ఏళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి రాష్ట్రాన్ని మరింత పురోగతి వైపు నడిపించాలి అని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ బీఆర్ఎస్ నాయకులు ఆర్జెసి కృష్ణ దేవభక్తుని కిషోర్ బాబు గొల్లపూడి రాంప్రసాద్ కూరాకుల వలరాజు నాగండ్ల కోటి పగడాల నాగరాజు బి రెడ్డి నాగచంద్రారెడ్డి బిక్కసాని ప్రశాంత లక్ష్మి షేక్ మక్బుల్ కర్నాటి కృష్ణ షేక్ షకీనా వాంకుడోత్ సురేష్ కందాల వీరేంద్ర ఉస్మాన్ బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు వెంకట్ తమ్మి రమేష్ పరిమళ ప్రవీణ్ షేక్ యూసుఫ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయం చేశారు.

## స్మార్ట్ కిడ్జ్‌లో హోరెత్తిన బోనాల జాతర సంబురం

**బోనం సమర్పించే భక్తి..అమ్మవారి కరుణ పొందే శక్తి తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు**

**బోనాలతో కనువిందు చేసిన చిన్నారులు**

**అమ్మవారికి బోనాలతో ప్రత్యేక పూజలు**





**ఖమ్మం/అక్షిత బ్యూరో :** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తున్న బోనాల సంబురాలు స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం హోరెత్తాయి. డప్పు దరువులతో పోతురాజు వేషధారణలతో అమ్మవారి వేషధారణలతో బోనాలు తలపై పెట్టుకుని పాఠశాల విద్యార్థులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. పాఠశాల విద్యార్థులు తమ గృహాలనుంచి బోనాల కుండలతో పాఠశాల ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం బోనాలకు గౌరీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనాలను తలపై పెట్టుకున్న విద్యార్థినిలు ఉపాధ్యాయులు బోనాలతో భారీ ఎత్తున గ్రామోత్సవం నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించారు. గ్రామోత్సవం ముందు పోతురాజు వేషధారణలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల సంబురాలు ప్రతీకగా నిలుస్తున్నాయన్నారు. ఈ బోనాల వేడుకలు మన తెలంగాణ ప్రాంతాలకే గొప్ప గౌరవాన్ని తీసుకుని వస్తున్నాయని ప్రపంచవ్యాప్తంగా బోనాల సంబరాలకు ప్రత్యేక స్థానం ఏర్పడిందన్నారు. ఈ బోనాల సంబరాన్ని ఇకముందు కూడా కొనసాగించాల్సిన బాధ్యత నవతరం పైనే ఉందని తెలియజేశారు. బోనాల వేడుకల విశిష్టతను విద్యార్థులకు తెలియజేసేందుకు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా బోనాల సంబురాలు నిర్వహించామని ఈ వేడుకలతో విద్యార్థులలో మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల గౌరవం ఆనందోత్సవాలు వెల్లి విరిసాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.